## 2

# నూతన జీవితంలో ఆశ్చర్యమైన మార్పులు

## (ఎఫెసీయులకు 4-6)

"మార్పు చెందడం" అన్న క్రియాపదం ఒక మార్గంనుండి మరో మార్గానికి తిరగడం అన్న వివరణను ఇస్తుంది. అలాగే ఈ పదం ఒక వ్యక్తి పూర్వస్థితికి తిరిగి రావడం అన్న ఆలోచననూ ఇస్తుంది. మారుమనస్సు అనేది పశ్చాత్తాపంతో మొదలై "ప్రభువు సముఖమునుండి విశ్రాంతి కాలము" వచ్చు సమయముగా అపొస్తలుల కార్యములు 3:19లో వివరించబడింది. దేవునికి లోబడే వారు మారుమనస్సు పొందాలని సువార్త తెలియజేస్తుంది. ఒక వ్యక్తి సువార్తను విని దేవుని సహవాసంలోకి ఊరికే వచ్చేయడు. అతడు ఆత్మీయ ఆశీర్వాదాలను ఆనందించాలంటే, సువార్తసందేశానికి ప్రతిస్పందించి, దేవుని మాటలకు లోబడియుండాలి. తన పాపములు క్షమించబడు నిమిత్తము దేవుని ఆజ్ఞను విని, నమ్మి, మారుమనస్సు పొంది సువార్తకు విధేయుడైతేనే "నూతనజీవితము" అను ఆశీర్వాదమును పొందగలడు (రోమీయులకు 6:4బి).

క్రీ.శ. 150లో జీవించిన జస్టిస్ మార్టైర్ యొక్క మాటలు ఇవి. ఒక వ్యక్తి మార్పు చెందినప్పుడు జరిగే మార్పును గురించి ఇది చెప్తుంది:

> దేవుని వాక్యం మనలను బలవంతం చేస్తుంది కాబట్టి, … దేవుని కుమారుని ద్వారా ఏకైక, అద్వితీయ దేవుని అనుసరిస్తున్నాయి. కాబట్టి ఒకప్పుడు వ్యభిచారంలోనున్న మనము పరిశుద్ధతను కలిగియున్నాము. ఒకప్పుడు చీకటి క్రియలను జరిగించిన మనము మరుగైన దేవునికి సమర్పించుకున్నాము, అన్నిటికంటే ముఖ్యంగా సంపద కూడగట్టడమే ముఖ్యం అనుకున్న మనము యిప్పుడు మనకు కలిగిన దాన్నంతయూ అవసరతలోనున్న వారికి పంచిపెడ్తున్నాము. ఒకప్పుడు తోటివారిని దూషించి, ద్వేషించి వేరే జాతి వారితో నివసించలేక ఇమడ లేకయున్న మనము ఇప్పుడు క్రీస్తు రాకను బట్టి, మన శత్రువుల నిమిత్తం ప్రార్థిస్తూ, అందరితో సమాధానంగా జీవిస్తూ మనలో ఉండేందుకు ఇష్టపడని ద్వేషించే వారితో సహితం క్రీస్తుని మంచి లక్షణాలను చూపిస్తూ సర్వాధికారియైన దేవుని నుండి ఆనంద కిరీటాన్ని పొందుటలో వారిని భాగస్తులుగా చేసేందుకు సఖ్యత కల్గి జీవిస్తున్నాము.[1]

మారుమనస్సు అనేది 1 థెస్సలొనీయకు 1:9 మరియు అపొస్తలుల కార్యములు 14:15 లో వివరించబడింది. మారుమనస్సు పొందిన వారు తమ జీవితంలో పెను మార్పును గురించి చెప్తున్నారు. వారు మారుమస్సు పొంది (వారి ఆలోచనలను మార్చుకొని), ఆయన ఆజ్ఞలకు లోబడడం ద్వారా మార్పు చెందుతున్నారు. ఆలోచనలోని మార్పు క్రియలోనూ మార్పును తీసుకు వచ్చింది. ఈ మార్పును వాక్యం "మారుమనస్సుకు తగిన ఫలము" లేదా "నీతి ఫలము" అని వివరిస్తుంది (మత్తయి 3:8; ఫిలిప్పీయులకు 1:11; చూడండి మత్తయి 7:16, 20; 2 కొరింథీయులకు 9:10).

నిజమైన మారుమనస్సులో జరిగే మార్పును గురించి పౌలు వివరిస్తున్నాడు. పౌలు క్రీస్తులోకి మారుమనస్సు చెందడం గురించి అపొస్తలుల కార్యములు 9 వివరిస్తుంది. పౌలు

దేవుని ఆజ్ఞలకు లోబడ్డాడు (అపొస్తలుల కార్యములు 22:4-16). పౌలు క్రైస్తవుడగుటకు ముందు, అతడు దేవుని సంఘమును తీవ్రముగా హింసించినవాడు (అపొస్తలుల కార్యములు 9:1, 2). పౌలు మారుమనస్సు తరువాత, "వెంటనే సమాజమందిరములలో - యేసే దేవుని కుమారుడని ఆయన గూర్చి ప్రకటించుచు వచ్చెను." (అపొస్తలుల కార్యములు 9:20). ఇతరులు ఈ మార్పును ఇలా గుర్తించారు - "వినిన వారందరూ విభ్రాంతి నొంది యెరూషలేములో ఈ నామమును బట్టి ప్రార్థన చేయు వారిని నాశనము చేసినవాడితడే కాడా? వారిని బంధించి ప్రధాన యాజకుల యొద్దకు కొనిపోవుటకు ఇక్కడికి కూడా వచ్చియున్నాడని చెప్పుకొనిరి" (అపొస్తలుల కార్యములు 9:21). ఇప్పుడు మీరు క్రైస్తవులు. తార్సువాడైన సౌలు వలె మీరు కూడా ఒక గొప్ప మార్పును చవి చూస్తారు.

మారుమనస్సు ప్రక్రియను ఎఫెసీయులకు 1 నుండి 3 వివరిస్తుంది. ఈ పద్దతుల ద్వారా వెళ్ళిన తరువాత, ఒక వ్యక్తి తార్సువాడైన సౌలు వలె ఉంటాడు. మారుమనస్సు *మునుపటి పరిస్థితికంటే* *తరువాతి* పరిస్థితి ఎంతో విభిన్నంగా ఉంటుంది. మారుమనస్సు *తరువాతి* మార్పును గురించి ఎఫెసీయులకు 4 నుండి 6 చెప్తుంది. ఈ పాఠం ఈ అధ్యాయాలను అధ్యయనం చేసి ఒక వ్యక్తి క్రైస్తవుడైన తరువాత అతడి జీవితంలో ఎలాంటి మార్పు ఉంటుంది అన్న విషయాన్ని చెప్తుంది.

## దేవుని ప్రాధాన్యతలను ప్రతిబింబించే లక్ష్యాలు (4:1-16)

ప్రాధానమైన మార్పుల్లో మొదటి మార్పు, మార్పు చెందిన వ్యక్తి జీవితంలోని లక్ష్యాలు మారిపోవడం. క్రైస్తవేతరులకు ఈ లోకపరమైన విజయాలు, స్థాయి, హోదా, సంపద, గర్వం లక్ష్యాలుగా ఉంటాయి. మారుమనస్సు ముందు మీరు లోకంలో ఉండియుండవచ్చు. కానీ దేవుని ప్రాధాన్యతలను అంగీకరించిన తరువాత పాత లక్ష్యాలు మరుగున పడిపోతాయి. క్రైస్తవులు తనకేం కావాలో ఆలోచించడం కాదు కాని దేవుడు ఏం ఆశిస్తున్నాడో ఆలోచిస్తాడు (గలతీయులకు 2:20; 6:14). ఈ అద్భుత మార్పును ఎఫెసీయులకు 4:1-16 వివరిస్తుంది. నూతన క్రైస్తవుల మధ్య అన్యోన్యతను ప్రోత్సహిస్తాదని (1-6 వచనాల) సంఘాన్ని బలపరిచేందుకు సహాయపడతాదని వాక్యం బోధిస్తుంది (11-16 వచనాలు).

ఒకప్పుడు తన స్వార్థం కోసం పనిచేసిన వ్యక్తి ఇప్పుడు దేవుని లక్ష్యాల కోసం పని చేయడం ఎంత అద్భుతంగా ఉంటుంది! మారుమనస్సు ముందు, అతని స్వార్థం విబేధాలను విషపు ఆలోచనలను కలిగిస్తుంది. కాని ఇప్పుడు నిస్వార్థం శాంతిని, ఐక్యతను ఇస్తుంది!

## ఆయన శక్తిని చూపించే ప్రవర్తన (4:17-32)

మారుమనస్సు నొందిన వ్యక్తి తన లక్ష్యాలను మార్చుకున్నప్పుడు ఆ లక్ష్యాలను చేరుకునేందుకు అతడి క్రియలు మారిపోతాయి, లోక ప్రవర్తన ప్రకారం క్రైస్తవులు ఈ లోకంలోని మనుషులు కఠిన హృదయులై తమ (17-20 వచనాలు). కోసమే జీవిస్తుంటారు. అటువంటి జీవన విధానం ఒక "అంధకారం" తమ స్వార్థం కోసం జీవించేవారు. "దురాశపరులు" అని పౌలు చెప్తున్నాడు. దురాశపరుడు ఇతరుల కోసం ఆలోచించడు!

నూతన క్రైస్తవుని జీవితంలో జరిగే పెను మార్పును గురించి 20 వ వచనం చెప్తుంది: "మీరాలాగు క్రీస్తును నేర్చుకున్నవారు కారు." మారుమనస్సు నూతన ప్రవర్తన విధానాలను

తెస్తుంది. ఎందుకు? ఎందుకంటే క్రీస్తు నుండి ఏం కోరుకుంటున్నాడో నేర్చుకున్న వ్యక్తి పాత విధానంలో జీవించలేడు. ఈ పేరా మొత్తంలో, నూతన క్రైస్తవుని ప్రవర్తన గూర్చి నొక్కి చెప్పబడింది:

- నూతన చిత్త వృత్తి కలుగుతుంది (23 వచనం).
- సత్యమునే వచించు నూతన సమర్పణ కలుగుతుంది. (25-27, 29, 31 వచనాలు).
- పని చేయుట యందు నూతన శ్రద్ధ ఉంటుంది (28 వచనం).
- దేవుని దయను మన ద్వారా చూపించాలన్న నూతన కాంక్ష ఉంటుంది (32 వచనం).

**తండ్రిని ప్రతిబింబించే ప్రభావాత్మకత (5:1-6:9)**

ఒక వ్యక్తి క్రీస్తు నిమిత్తం జీవించుట ఆరంభించగానే అతడు వ్యక్తిగత ప్రభావాత్మక తీవ్రతను గుర్తిస్తాడు. ఉప్పు మరియు వెలుగువలె క్రైస్తవులు తమ ప్రభావాత్మకతలో శక్తివంతులు (మత్తయి 5:13, 16). నమ్మకమైన క్రైస్తవుడు తనను తాను ఇతరులకు మాదిరిగా ఉంచడం ద్వారా వారు సత్యమునకు విధేయులయ్యేలా చేయాలనుకుంటాడు (కొలొస్సయులకు 4:2-6). వ్యక్తిగత ప్రభావం అనేది ప్రధానమైనదే. అందుకే క్రైస్తవులు "దేవుని పోలి" నడుచుకోవాలని పౌలు కోరుతున్నాడు (ఎఫెసీయులకు 5:1). ఒక పసివాడు తన తండ్రిని చూచినప్పుడు ఎంత గొప్పగా భావిస్తాడో, అలాగే క్రైస్తవులు కూడ తమ తండ్రియైన దేవుని చూడాలి. ఆ చిన్నపిల్ల తన తండ్రిలానే నడవాలని, మాట్లాడాలని ప్రయత్నిస్తుంది ఎందుకు? ఆ పాప తన తండ్రిని చూసి గర్వపడుతుంది. అతడిలానే ఉండాలనుకుంటుంది. అదే విధంగా నూతన క్రైస్తవుడు కూడా తన పరలోక తండ్రిని పోలియుండేందుకు ప్రయత్నించాలి!

మన నైతిక (5:3-5), స్నేహితులను ఎన్నుకోవడం (5:6-14), జీవితంలో ప్రాధాన్యతలు (5:15-21), కుటుంబ సంబంధాలు (5:22-6:4), లేదా పనిలో ప్రవర్తన (6:5-9) వంటి విషయాల్లో ఎటువంటి మార్పు లేకపోతే, మన మంటి ప్రభావాత్మకత నాశనమైనట్లే! ఒక వ్యక్తి క్రైస్తవుడయినప్పుడు అతడు కొన్ని పనులు చేయకూడదని, కొన్ని రకాలుగా మాట్లాడకూడదని, కొన్ని పనులకు హాజరుకాకూడదని నిర్ణయించుకుంటాడు. ఎందుకలా నిర్ణయం తీసుకుంటాడు? ఎందుకంటే, వ్యక్తిగత ప్రభావం అనేది క్లిష్ట అంశం, సాధ్యమైనంత మంచి ప్రభావాన్ని తాను చూపించాలనుకుంటాడు (చూడండి మత్తయి 18:6-14; రోమీయులకు 14:13-21).

అలెగ్జాండరు మహా చక్రవర్తి సైన్యం గురించి ఒక కథ ఉంది. అతని సైన్యంలో అలెగ్జాడరు అనే అదే పేరున్న ఒక సైనికుడు ఉండేవాడు. కాని అతడోదొంగ. చక్రవర్తి అతని ప్రవర్తనను చూసి కోపపడి "నీ పేరైనా మార్చుకో లేదా దానికి ఘనతైనా తీసుకురా" అని అన్నాడు. సువార్త యొక్క శక్తిని గురించిన గొప్ప సాక్ష్యాన్ని గురించి పౌలు ఎఫెసీయులకు 5:1-6:9లో చెప్తున్నాడు. క్రైస్తవులైనవారు మార్పు చెంది సమాజం మీద మంచి ప్రభావాన్ని చూపుతారు. మీరిప్పుడు ప్రభువులకు ప్రభువైన యేసు నామాన్ని కల్గియున్నారు. దానికి ఘనత తీసుకురండి!

### ఆయన కాపుదలను తెలియజేసే పోరాటాలు (6:5-20)

క్రైస్తవుడు అగుట ద్వారా నీవు దేవుని సైన్యంలో చేరి సాతానుసైన్యంపై పోరాటం జీవిస్తున్నావు! క్రైస్తవ జీవితంలో ఆత్మీయ పోరాటం ఉంది, పాపపు బంధకాలనుండి క్రైస్తవులు విడిపించబడ్డారు ఆ బంధకం నుండి తప్పించుకున్న వారిని మరలా చేజిక్కించుకునేందుకు సాతానుడు ఎన్నో ప్రయత్నాలు చేస్తున్నాడు.ఈ ప్రమాదం గురించి క్రైస్తవుడు జాగ్రత్త కలిగియుండాలి (చూడండి 1 పేతురు 5:8-10; 1 కొరింథీయులకు 15:58).

సాతాను వలలో మరలా పడకుండా దేవుడు నిన్నేలా కాపాడుతున్నాడో వాక్యం చెప్తుంది. ఎఫెసీయులకు 6:11-17 లోనున్న "క్రైస్తవ సర్వాంగ కవచం" వివరం అందరికీ తెలిసిందే!

మీరు యుద్ధంలో ప్రవేశించారు అని తెలుసుకోవడం ఆశ్చర్యంగానే ఉంటుంది. ఎవరి విశ్వాసం దృఢంగా ఉంటుందో వారే ఇందులో గెలుస్తారు. క్రైస్తవుడు ఇది వరకు ఉన్న వైఖరి, అలవాట్లు, నమ్మకాలను ఎదురించడం ద్వారా పోరాడుతాడు. ఆత్మీయ పోరాటంలోని సమర్పణ మారుమనస్సును రూఢి చేస్తుంది.

### మనలను నూతన పరిచే సంబంధాలు (6:21-24)

క్రైస్తవులైన తరువాత మీరు మీ స్నేహితులనూ మార్చుకోవచ్చు. దేవుని యందలి మీ విశ్వాసాన్ని బలపరిచే, ప్రభావితం చేసే వ్యక్తులను మీరు కనుగొంటారు. క్రీస్తుకు తమను సమర్పించుకున్న అనేకమంది తమ జీవితాలను కట్టుకోలేని వారితో స్నేహాన్ని ఇక మీదట కొనసాగించలేరు (చూడండి మత్తయి 10:34-39).

క్రైస్తవుడగుట ద్వారా నీవు దేవుని కుటుంబంలో చేర్చబడతావు. దాని ఫలితంగా, మీకు ఇవి కలుగుతాయి:

... జీవిత ప్రతికూలతల్లో సహాయమందించే తోడు (6:21).
... విశ్వాసంలో ఎదిగేందుకు తోడ్పడేవారి సహవాసం (6:21).
... దేవుని ప్రేమ గురించి నిశ్చయత నిచ్చే ఆదరణ (6:23).
... దేవుని పట్ల మీ ప్రేమను బట్టి మీరు భద్రం, క్షేమం అన్న విశ్వాసం (6:24).

### ముగింపు విషయాలు

ఆశ్చర్యకరమైన మార్పులతో క్రైస్తవ జీవితం ఆరంభమవుతుంది.దేవుని అధికారానికి సమర్పించుకుంటే, మారుమనస్సు "ఫలాలనిస్తుంది" (లూకా 3:8). ఈవిధానంమార్పునొందినవ్యక్తి ఆలోచనల్లో, క్రియలలో మరియు, సమర్పణలో మార్పునిస్తుంది.

ఒక వ్యక్తి మారుమనస్సు నొందినప్పుడు జరిగే మార్పు గురించి పాత నిబంధనలోని రాణి యైన ఎస్తేరు కథ ఉదాహరణగా నిలుస్తుంది. దుష్టుడైన హామాను మొర్దెకైను ద్వేషించి మరణ శిక్షకు సిఫారసు చేసాడు. ద్వేషించి మరణ శిక్షకు సిఫారసు చేసాడు. మొర్దెకై నిస్సహాయ స్థితిలో నున్నా, దేవుని కాపుదల పరిస్థితిని మార్చేసింది. దేవుని అక్కర, ప్రణాళికను బట్టి మొర్దెకై చంపబడక, రాజైన అహష్వేరోషు చేత హెచ్చింపబడ్డాడు. మొర్దెకై చంపబడవలసిన దినం ఏం జరిగిందో వాక్యం ఇలా చెప్తుంది - "అప్పుడు మొర్దెకై ఊదా వర్ణమును, తెలుపు

వర్ణమును గల రాజవస్త్రమును బంగారపు పెద్ద కిరీటమును అవిసెనారతో చేయబడిన ధూమ్రవర్ణము గల వస్త్రమును ధరించుకొనినవాడై రాజు సముఖమునుండి బయలుదేరెను. అందు నిమిత్తము షూషను పట్టణము ఆనందించి సంతోషించెను" (ఎస్తేరు 8:15). ఒక పెను మార్పు కలిగింది. నిషేధింపబడినవాడు ఘనత నొందాడు. అతని సాధారణ వస్త్రాలు పోయి రాజ వస్త్రాలు వచ్చాయి. అంతా మారిపోయింది. ఇదే మార్పు ఒక వ్యక్తి క్రైస్తవుడైనప్పుడు కలుగుతుంది. దేవుని శక్తి చేత త్రోయబడినవారు ఆదరణనుపొందుతారు. ఈ మార్పును కలిగించే దేవుని ఆశ్చర్యమైన కృపా, రక్షణ కోసం దేవునికి కృతజ్ఞతలు!

---

సూచన

[1]Justin Martyr *Apology I* 14.